నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం నవంబర్ 18.2024 www.navatelangana.com

గ్రంథాలయ వారోత్సవాలు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

57గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కవి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన బహుమతి పిల్లల కథల పుస్తకం ఆవిష్కరణ జరిగింది. పుస్తకంలోని కథలపై పరిచయ కార్యక్రమం కూడా చేశారు. మేరెడ్డి యాదగిరిరెడ్డి గ్రంథాలయం మాజీ చైర్మెన్లు గాదె వినోద్‌రెడ్డి, రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, పున్న అంజయ్య, కట్ల నాగయ్య, కవులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) మండల మహాసభ

నవతెలంగాణ-కట్టంగూర్

ఈనెల 19న సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మా ట్లాడారు. మండలవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 200 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజ రవుతారని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర ంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చిం చనున్నట్లు తెలిపారు. మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు మాదసైదులు, పెంజర్లకృష్ణ, జాల ఆంజనేయులు, చిలుకూరి సైదులు, యనమల ప్రవీణ్, గోపిరెడ్డి, సందీప్‌రెడ్డి,మాద శ్రీను, బొడ్డుపల్లి నర్సింహ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో..
రాష్ట్రంలో మూడో స్థానంలో నల్లగొండ

- **లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును అధిగమించిన నల్గొండ జిల్లా**
- **ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో ఇప్పటివరకు రూ.109 కోట్ల జమ**
- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వానాకాలం కొనుగోలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగుతుంది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ధాన్యం కొనుగోలుకేంద్రాలను నల్లగొండ జిల్లా కేంద్రంలో ధాన్యం కొను గోలుకేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ మొదట్లో మిల్లర్ల అలకతో కాస్త ఆలస్యంగా కొనుగోలు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారుల చొరవతో ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లో మెప్మా కేంద్రాల్లో నిత్యం పర్యవేక్షణ చేసి రైతుల అండగా నిలుస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో నల్లగొండలో కొనుగోలు వేగవంతమైనప్పటికీ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కొనుగోలు మందకోడిగా సాగుతున్నాయి.

రాష్ట్రంలో మూడో స్థానం నల్లగొండ

వరి ధాన్యం కొనుగోలులో లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేసి నల్లగొండ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 871 ధాన్యం కొనుగోలు కేంద్రాలుఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు



చేసింది. నల్లగొండ(375 కొనుగోలుకేంద్రాలు) మినహా సూర్యాపేట (206), యాదాద్రిభువనగిరి(290) జిల్లాల్లో ఇంకా. పూర్తిస్థాయిలో కొనుగోలు ప్రారంభం కాలేదు. సన్నాలు కొనుగోలు చేసేందుకు. నల్లగొండలో 40 కేంద్రాలు, సూర్యాపేటలో 60 కేంద్రాలు, ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3 లక్షలా 3 వేలా 927ఎకరాల్లో సన్నాలు సాగు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అందులో నల్లగొండలో 2లక్షలా 68 వేలా778 ఎకరాల్లో సాగు చేశారు. సూర్యాపేట జిల్లాలో 93 వేలా188 ఎకరాలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 31,961ఎకరాల్లో సాగు చేశారని అధికారుల లెక్కలు చెబుతున్నాయి

ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 109 కోట్ల రూపాయల జమ

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఈ వానకాలం ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల దొడు ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యంతో పాటు, 4900 క్వింటాళ్ల సన్నధాన్యం సైతం కొనుగోలు చేశామని ,ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు రూ. 109 కోట్లు వారి ఖాతాలలో జమ చేసినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను, ప్రతిరోజు తనతో పాటు ,అదనపు కలెక్టర్, పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీ చేస్తున్నారని, అంతేగాక ప్రత్యేకఅధికారి సైతం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. రైతులు కొనుగోలుకేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే అమ్ముకునేందుకు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతుధరను పొందవచ్చని చెప్పారు. జిల్లావ్యాప్తంగా అన్ని కొనుగోలుకేంద్రాలలో అవసరమైన సౌకర్యాలని ఉన్నాయని ,ఇప్పుడు ఎలాంటి వర్షాలు లేనందున ధాన్యం కొనుగోలు ఊపందుకుందని వెల్లడించారు .కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సైతం కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వర త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాల్సిందిగా పునరుద్ఘాటించారు.

గ్రూప్-3 పరీక్షలు.. తొలిరోజు ప్రశాంతం

- **మిర్యాలగూడలో 28 కేంద్రాలు**
- **7,798 అభ్యర్థులకు గాను..1-పేపర్- 3044,**
- **పేపర్ 2-కి 2,930 మంది హాజరు**
- **పరీక్షా కేంద్రాలను సందర్శించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ హరిబాబు**

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేతృత్వంలో ఈ నెల 17 (ఆదివారం) గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, పోలీస్ బందోబస్తు నడుమ ప్రారంభమయ్యాయి. పేపర్-1 ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగింది. మిర్యాలగూడ పట్టణ, మండలంలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలలో మొత్తం 7798 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్-1- పరీక్షకు 3044 అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-2- 2930 అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఆదివారం రోజు జరిగిన రెండు గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అధికారులు పేర్కొన్నారు. ఈనెల 18న సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు పేపర్ 3 పరీక్ష జరగనుందని అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు నిఘా, తోపాటు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి అభ్యర్థికి క్షుణ్ణంగా పరిశీలించి, మెటల్ డిటెక్టర్ తో తనిఖీ చేసిన తదుపరి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ



నిబంధనలు పాటిస్తూ.. పరీక్ష హాలులోకి అనుమతించారు. ఆయా పరీక్ష కేంద్రాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా తగు సూచనలు చేశారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మిర్యాలగూడ పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల, కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, సాకేత (కేఎల్ఎన్ బాలికల) జూనియర్ కళాశాల, మిర్యాలగూడ మండలం కేశవ్ నగర్ శ్రీ చైతన్య స్కూల్, శ్రీనివాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల, మిర్యాల పట్టణంలోని సినాప్సి జూనియర్ కళాశాల, మండలంలోని అవంతిపురం శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్, తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ లో గల పరీక్షా కేంద్రాలను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ సందర్శించారు. ఆయన వెంట తహసిల్దార్ హరిబాబు తదితలున్నారు.

అభివృద్ధి పనులో నాణ్యత లేకపోతే సహించేది లేదు

నవతెలంగాణ-చండూరు

మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణపనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.పనుల్లో నాణ్యత లేకపోతే సహించేది లేదన్నారు.నాణ్యతతో రోడ్డు నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. సీసీరోడ్డు నిర్మాణం నాణ్యతగా ఉందా లేదా సీసీరోడ్డు నిర్మాణం పూర్తయ్యాక వర్షపునీరు ఎటువైపు వెళ్తుందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీరు వెళ్లే ప్రాంతంలో పైపుల సైజు పెంచాలని సూచించారు.మిషన్ భగీరథ పైప్‌లైన్లతో పాటుమున్సిపాలిటీ నీటి పైపులైన్లు ఎటువైపు వెళుతున్నాయని ఆరా తీశారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల భవిష్యత్తు కాలంలో కూడా డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండకుండా సజావుగా వెళ్లేలా రోడ్డు మధ్యలో క్రాసింగ్ ల సంఖ్య పెంచాలని అన్నారు. డ్రైనేజీ చివర్ల వరకు 84 ఫీట్ల వరకు ఉంటుందని మరో ఆరు ఫీట్లుపెంచినట్లయితే భవిష్యత్తులో ఎటువంటి కేబుల్స్ కానీ..పైపులైన్లు



గాని వేసుకోవడానికి వేసులుబాటుగా ఉంటుందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మున్సిపాలిటీకి సంబంధించి మాస్టర్‌ప్లాన్ తయారు చేయించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతకుముందు చండూరు మున్సిపల్ కార్యాలయంలో స్త్రీశక్తి లోన్ ద్వారా నిర్మించుకున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ప్రజలు క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నాగమణికి ఇచ్చిన మాటను నెరవేర్చిన ఎమ్మెల్యే

గతంలో చండూరు మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ పర్యటించారు. నాగమణి అనే యువతి ఇంటి ముందు సీసీరోడ్డు నిర్మించాలని కోరడంతో ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీసీరోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేకు నాగమణితో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కళాతోరణ నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండలంలోని చొప్పరివారి గూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొరిమి ఓంకారం, అనంత చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న,కోడిశ్రీనివాస్, నల్లగంటి మల్లేష్, బూతరాజు ఆంజనేయులు కావలి ఆంజనేయులు, కాటంరవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లాలో ర్యాగింగ్ భూతాన్ని తరమికొట్టాలి



- **ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మూడవత్ జగన్ నాయక్**

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లాలో ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాంగింగ్ జరగకుండా జిల్లా ఎస్.పి. భాద్యత తీసుకుని సందర్శించాలన్నారు. హస్టల్స్, కళాశాలలో పోలీసుశాఖ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో స్నేహ పూరిత వాతవరణం కల్పించాలని, జిల్లాలో మెడికల్ విద్యాసంస్థలలో ర్యాగింగ్ చేసిన ఘటనలపై విచారించి, చర్యలు తీసుకోవాలన్నారు. నల్గొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటనలు తీవ్ర ఆందోళన కల్గిస్తున్నాయని, మెడికల్ విద్యలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల పట్ల తోటి విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో వికృతమైన చర్యలు చేయడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో ర్యాగింగ్ నిరోధనానికి ప్రభుత్వం, కళాశాలలు, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలో మాత్రమే బయటకు వచ్చాయని, కానీ రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కనపడుతుందన్నారు. యాంటి ర్యాగింగ్ కమిటీలు కేవలం పేరుకే పరిమితం తప్ప ర్యాగింగ్ నిరోధనానికి చర్యలు లేవని ఆరోపించారు. తక్షణమే నల్గొండ జిల్లాలో జరిగిన ర్యాగింగ్ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి నుమాన్, తరుణ్, తిరుమలేష్, పవన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

- **ఎమ్మెల్యే బాలు నాయక్**
- **సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: డాక్టర్ వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వద్దిపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రివర్ నిమ్స్, సూర్య హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమానికి హాజరై, పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి, తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్యసేవల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తునమన్నారు. త్వరలో దేవరకొండలో ఉన్న 100పడకల ఆసుపత్రిని 200ల పడకలుగా మార్చబోతునమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన యల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్



సతీష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడియ నాయక్, మాజీ ఎంపీటీసీ నారాయణ, మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యువనేత డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ నాయక్,యువ నాయకులు ఎస్ నారాయణ, బి సత్తయ్య ఆర్ దస్రునాయక్, సుభాష్ నాయక్, వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్, డాక్టర్ రవీందర్ రెడ్డి, వైద్యురాలు ప్రజ్ఞ,కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

- **24న నార్కట్‌పల్లిలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలు**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

యూటీఎఫ్ జిల్లా మహాసభలు 24న నార్కట్ పల్లి మండలకేంద్రంలో జరగనున్నాయి.ఈ మహా సభలను పురస్కరించుకొని ఆదివారం నార్క ట్‌ప ల్లిలోని ఎంఆర్‌సీలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు. ఎడ్ల సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం,కోశాధికారి శేఖర్ రెడ్డి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు. ఎడ్ల సైదులు మా ట్లాడుతూ రాబోవు రెండు సంవత్సరాలలో



విద్యారంగ అభివృద్ధి కోసం అనుసరించాల్సిన వ్యూ హాలను చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఈ జిల్లా మహాసభలలో చర్చించడం జరు గుతుందన్నారు. ఈ మహాసభలకు జిల్లావ్యాప్తంగా 33 మండల శాఖల నుంచి రెండు పట్టణ శాఖల నుంచి ఉపాధ్యాయ సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు మొదలైన వారు హాజరవుతున్నందున కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజ యవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రవీందర్‌రెడ్డి, జి ఆదినారాయణ, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎస్ భానుప్రకాష్, కే.వెంకన్న, జి.వెంకన్న, సిహెచ్ ప రుషోత్తం, ఎం.సురేష్, వై.నరేష్, జి.హేమలత, జి శోభ, విజయలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **వికలాంగుల హక్కుల పోరాటసమితి జాతీయ కోర్ కమిటీ కో చైర్మెన్ రాంబాబు**

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు జరపాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ కో చైర్మెన్ రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన సంఘం సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వికలాంగులకు రూ.6000 పెన్షన్ అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ఆచరణలో చూపాలన్నారు. హక్కుల సాధనకు ఈనెల 26న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరప తలపెట్టిన మహా ధర్నాకు 33 జిల్లాల నుంచి వికలాంగులు అసంఖ్యాంగా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వృద్ధులు. వితంతువులు. ఒంటరి మహిళలకు రూ.4000 పెన్షన్ వర్తింప చేస్తామని ప్రభుత్వం మాట ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 18న అన్ని కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని



చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న హామీలు అమలు జరపకుండా కాలయాపన చేయడం భావ్యం కాదన్నారు. ఇచ్చిన హామీలను అమలు జరిపేందుకు ముఖ్యమంత్రి సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు కొత్త వెంకన్న. జిల్లా మహిళా అధ్యక్షురాలు చైతన్య. సీనియర్ నాయకులు అహ్మద్ ఖాన్. సురేష్. సోమన్న. శ్రీను. ఖలీమ్. సద్దాం. ఎస్కే సమీద్. గంగాభవాని పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా కోటేశ్

నవతెలంగాణ-నిడమనూరు



సీపీఐ(ఎం) నిడమనూరు మండల కార్యదర్శిగా సూరపల్లి గ్రామానికి చెందిన కందుకూరు కోటేష్ శనివారం జరిగిన పార్టీ మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం,జరిగిన నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకొని అణగారిన వర్గాల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అనగారిన వర్గాల హక్కుల కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజలందరికీ న్యాయం జరగాలని, త్యాగాలు చేసి అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఆకర్షితులై విద్యార్థి దశ నుండి పోరాటాలలో పాల్గొంటున్నానని ఆయన తెలిపారు,. మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, అందడం కోసం ప్రజల ందరితో కలిసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల అప్పుడు ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు, హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆయన అన్నారు. సాధ్యం కానీ హామీలను ఇచ్చి నిధులు లేవనే సాకుతో కాలయాపన చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. రానున్నది ప్రజా పోరాటాల కాలమని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. మండలంలోని ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూముల్లో ఎర్రజెండాలు పాతి లబ్దిదారులకు అందరికీ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని తెలిపారు.

కులగణన సర్వే పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని తాటికల్ రోడ్డులో కులగణన సర్వే కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆదివారం పరిశీ లించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు వంటెపాక నక్షత్, చెనగాని రాజశేఖర్‌గౌడ్, నల్లగొండ మహేష్, దైద సురేష్, మటగిరి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన లిటిల్‌సోల్జర్స్ ఫౌ ండేషన్ సభ్యులు నిరుపేద కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలో నివాసం ఉంటున్న పట్టూరి మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందగా రూ.6 లక్షల వరకు ఖర్చు అయ్యాయని, వైద్యం కోసం అప్పు చేయగా కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం రూ.10,200 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బ్రహ్మదేవర నరేష్, సింగారపు మారుతి, గుండు విక్రమ్, సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

పానుగోటి అంజన్‌రావు సేవలు మరువలేనివి

- **సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి**

నవతెలంగాణ-మర్రిగూడ

పానుగోటి అంజన్ రావు సమాజానికి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం పానుగోటి అంజన్ రావు దశదినకర్మ సం దర్భంగా అంజన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,మాజీ వైస్ ఎంపీపీ పానుగోటి విజయ రామారావు,సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి,సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్,చెల్లం



పాండురంగారావు, ఆకుల రఘుమయ్య, ఎరుకల యాదయ్య, నిరంజన్, కోన్ రెడ్డిగిరి, కళ్లెం యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరి సైదులుకు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రంథ రచనలు చేసిన రచయితలను సన్మానించారు. ఈ గ్రంథంలో నల్లగొండ జిల్లా ఆధునిక పద్య కవిత్వంపై వ్యాసరచన చేసినందుకు నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన డాక్టర్ టంగుటూరి సైదులును ఏమైంది పాస్వర్డ్ ఎల్కూరి శివారెడ్డి, సారస్వత పరిషత్ కార్యదర్శి జుర్రు చెన్నయ్య ఘనంగా సన్మానించారు.ఈ గ్రంథానికి ముఖచిత్రంగా తెలంగాణ వీరవనిత రాణి



రుద్రమదేవి శిలాశాసనాన్ని, రుద్రమదేవి కాంస్య విగ్రహాన్ని ప్రచురించడం నకిరేకల్ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాచకొండ యాదయ్య శనివారం గుండె పోటుతో మృతి చెందారు. యాదయ్య వృత్తిరీత్యా రెడీమిక్స్ డ్రైవర్ కావడంతో అయన పని చేస్తున్న శ్రీ మారుతి రెడీమిక్స్ యజమాని దేవులపల్లి నరేందర్ రెడ్డి పంపిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం తోటి డ్రైవర్లు ఆయన కుటుంబాన్ని పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో పారంద రమేష్, దేవరాం, వేనేపల్లి శ్రీపతిరావు, పల్లె వెంకటయ్య, పోలేపల్లి శ్రీరాములు, ప్రభుదాస్, బాలకృష్ణ, రవీందర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. నవంబర్ 29, 30 డిసెంబర్ 1న సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని మూడవ శాఖలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి దుగ్గి వేణు, ఇందిరాల శ్రీను, మాజీ వార్డ్ మెంబర్ దుగ్గి అన్నపూర్ణ, ఇందిరాల సైదులు ,రాము, రేణుక, కల్పన, నాగమణి, వడ్లానపు వెంకటయ్య శ్రీను, సావిత్రి ,ఇందిరాల ప్రేమ్, చిలకరాజు కోటయ్య, రేపాకుల కార్తీక్ పాల్గొన్నారు.

తల్లికి పరీక్ష.. బిడ్డకు నిరీక్షణ



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్ష రాయటం కోసం కేతేపల్లి మండలం ఆమనగల్లుకు చెందిన శ్రావణి అనే అభ్యర్థి, కోదాడ పట్టణంలోని ఉన్న బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి చేరుకుంది. పరీక్షా సమయం కావడంతోటే హడావుడిగా తన ఆరు నెలల చంటి బిడ్డను, తన అమ్మమ్మ దగ్గర ఉంచి గ్రూప్-3 పరీక్ష రాసేందుకు వెళ్లిపోయింది. ఈ క్రమంలో అభ్యర్థి పరీక్ష కాస్త, ఆ చంటి బిడ్డకు పెద్ద పరీక్షగా మారింది. ఎగ్జామ్ హాల్ లోకి వెళ్తున్న తన తల్లిని చూసి, పసిబిడ్డ పాల కోసం గుక్కపట్టి ఏడవటం మొదలు పెట్టింది. ఇది కాస్త అక్కడ ఉన్న వారు చూడడం తోటి, తల్లికి బిడ్డకు ఆ దేవుడు ఎంత పరీక్ష పెట్టాడు అంటూ, ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తల్లికి ఉద్యోగం వస్తే బాగుండని మరికొంత మంది బాటసారులు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఏది ఏమైనా సంసార సాగరంలో ఈదుతున్న ప్రతి ఒక్కరి జీవితంలో, ఇలాంటి సన్నివేశాలు ఎదురైతుఉంటాయంటూ మరికొంతమంది చెప్పుకొస్తున్నారు.

ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- 300 రోజులు దాటినా అమలుకు నోచుకోని హామీలు
- రైతు భరోసా, గిట్టుబాటు ధరలను మరిచిన ప్రభుత్వం
- హైడ్రా పేరుతో పేదల జీవితాలతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల సమస్యలు గాలికి వదిలేసి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలకు పరిమితమయ్యాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తుందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను బలహీనపరుస్తూ బడా కార్పొరేట్ శక్తులు బాగు చేసే విధానాలు అనుసరిస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను పెంచి పోషిస్తు మరోపక్క ప్రతిపక్షాలపై అర్థంలేని విమర్శలు, స్థాయి లేని ఆరోపణ చేసుకుంటూ కాలం గడుపుతుందని మండిపడ్డారు. దీనివలన నిరుద్యోగులు, చేతి వృత్తుదారులు, కార్మికులు, రైతులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు గా ఉన్న సకల జనులు అనేక కష్టానష్టాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే ఎన్నిక,ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే పన్ను అనుకుంటూ ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెంచుతూ నూటికి 90 శాతం గా ఉన్న ప్రజల సంపద కొల్లగొట్టి 10 శాతంగా ఉన్న బడా, స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కదిలి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 300 రోజులు దాటిన మూడు వాగ్దానాలు మాత్రమే అమలు చేసిందని ఆరోపించారు. మిగతా హామీలు వెంటనే అమలుచేసి కాంగ్రెస్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పూర్తిస్థాయిలో మంత్రి మండలిని నేటికీ ప్రభుత్వం ఏర్పాటు చేయలేక పోయిందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేక పోయారని విమర్శించారు.రైతు భరోసా,గిట్టుబాటు ధరవంటివి మర్చిపోయారని అన్నారు. అసంఘటితరంగా కార్మికుల సమస్యలను తీర్చలేక పోయారని, మహిళలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. హైడ్రా పేరుతో పేదల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతుందన్నారు. పేదలకు ఇల్లు నిర్మించిన తర్వాతనే మూసి పరివాహ ప్రాంతాలలో పనులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో వచ్చిన, వ్యక్తమైన సమస్యలను చిత్తశుద్ధితో అమలు చేయడంతో ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేయకపోతే ప్రజలు పెద్ద ఎత్తున కదిలి పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరవు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

12.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

- ఇప్పటిదాకా 1,64,191 టన్నుల పత్తిని రైతుల వద్ద నుండి కొనుగోలు
- సోయాబిన్ సేకరణలో దేశంలో తెలంగాణ మొదటిస్థానం
- వరి కొనుగోలుకేంద్రాన్ని సందర్శించి రైతులతో ముచ్చటించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో శనివారం వరకు 1,82,149 మంది రైతుల నుండి రూ.2,851 కోట్ల విలువ గల 12.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన ఖమ్మం నుండి హైదరాబాద్‌కు వెళుతూ మార్గమధ్యలో సూర్యాపేట జిల్లా టేకుమట్లలో ఉన్న ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి, సౌకర్యాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం ఒక్కరోజే 1,48,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సేకరించే ధాన్యం గోదాముల్లో నిల్వ ఉంచి అవసరాలకు తగ్గట్లుగా బియ్యం పట్టిస్తారని అప్పటిదాకా రంగు మారకుండా ఉండటానికి 17శాతం తేమ నిబంధన పాటించాల్సి ఉందని వివరించారు. ప్రజలకే నాణ్యమైన బియ్యాన్ని చౌకధరల దుకాణాల ద్వారా అందించడానికి ఆ నిబంధన పాటిస్తున్నట్లు పేర్కొన్నారు.అంతిమంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అది ప్రభుత్వ కొనుగోలు ద్వారానో లేక ప్రైవేట్ కొనుగోలు వలనా అన్నది తమకు అప్రాధాన్యమని తెలియజేశారు. రాష్ట్ర సన్నాలను ఇప్పుడు పొరుగు రాష్ట్రాలవారు వచ్చి మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయడం అనేది ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కారణమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలకు నియమించడిన ప్రత్యేకాధికారులు, జిల్లా కలెక్టర్లు నిత్యం ధాన్యం, ప్రత్తి కొనుగోళ్ళను పర్యవేక్షించాలన్నారు. సోయా సేకరణలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. 142.53 కోట్ల విలువైన 29,134 క్వింటాళ్ళు సేకరించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా రైతులకు రూ.500 బోనస్ చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. మద్దతు ధర డబ్బులు సివిల్ సప్లై సంస్థ రైతులకు నేరుగా చెల్లిస్తుందని చెప్పారు. బోనస్ చెల్లింపులు మాత్రం ఆర్థిక శాఖ ద్వారా జరుగుతాయని అంధుకని 4,5 రోజులు ఆలస్యం జరుగుతుందని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ అధికారుల నివేదిక ప్రకారం నవంబర్ 3 వ వారం నాటికి 48శాతం మేర (సుమారు 33 లక్షల ఎకరాలు) వరి కోతలు పూర్తి అవుతాయని తెలిపారు. నవంబర్ చివరి నాటికి ఇంకొక 21శాతం (14 లక్షల ఎకరాలు) కోతలు పూర్తికాగలదని అంచనా ఉందని దానికి తగ్గట్లుగా వరి ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయడమైందని వివరించారు. అలాగే రూ.1206 కోట్ల విలువ గల 1,64,191 టన్నుల పత్తిని 6815 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసామని స్పష్టం చేశారు. యావత్తు యంత్రాంగం రైతులకు అండగా ఉండి, కొనుగోళ్ళు సజావుగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఆయన వానాకాలం దిగుబడుల గురించి ఆరా తీయగా.. దానికి రైతులు సరాసరి ఎకరానికి 40 బస్తాల కంటే ఎక్కువగానే దిగుబడి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్లో కూడా తమకు మంచి ఆకర్షణీయమైన ధర వస్తుందని, మిల్లర్లు కూడా తేమశాతం పట్టించుకోకుండా కల్లాల మీదనే కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర, బోనస్ కంటే కూడా అధిక ధర రావడంతో కొంతమంది రైతులు వాళ్ళకు అమ్ముతున్నట్లు తెలియజేశారు. దానికి మంత్రి స్పందిస్తూ ఇదే సందర్భంలో వరికొయ్యలు తగుల బెడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వ్యవసాయశాఖ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వ్యవసాయశాఖ తరపున వచ్చే 15 రోజులు వరి కొయ్యలు తగులబెడ్తే వచ్చే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే గ్రామ సభలలో తీర్మానాలు చేయించి దీనిని సంపూర్ణంగా అరికట్టాలన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి


నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను కోరారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం స్థానికంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపడటం లేదన్నారు అట్టి హామీల అమలుకు రానున్న రోజుల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తురక వీరయ్య, శీలం వెంకన్న, ఇంటితిరపయ్య, చింతకాయల వెంకన్న, బత్తిని అక్కమ్మ , సావిత్రి, కాలంగి మిన్నమ్మ, దాసరి సుభద్ర, తురక మట్టమ్మ, ప్రియాంక, గోనెల వెంకటమ్మ పాల్గొన్నారు.

కార్తీక కమ్మ వనభోజనాలు

నవతెలంగాణ-చిలుకూరు



మండల కేంద్రంలో ఆదివారం కార్తీక కమ్మ వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న రామాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి పూర్ణ కుంభంతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బొడ్రాయి వద్ద జలాభిషేకం నిర్వహించారు. కార్తీక వనభోజనాల సందర్భంగా పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడంతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నియోజకవర్గస్థాయి కమ్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని హుజుర్ నగర్ రోడ్డు బైపాస్ పక్కన క్రీ, శే గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ 7వ రోజు 400 మంది అయ్యప్ప, శివ, సర్వదీక్ష స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది అన్నారు. అన్నదానానికి అన్నదాత చార్టెడ్ ఏకౌంటెంట్ ఉమామహేశ్వర్ చౌదరి వారి ధర్మపత్ని సాహితి లు అన్నదాతలు వ్యవరిం చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటసూర్యారెడ్డి పాల్గొన్నారు.

'భారీ వాహనాలను పురవీధుల్లోకి అనుమతించవద్దు'



నవతెలంగాణ-నేరేడుచర్ల

భారీ వాహనాలను పురవీధుల్లోకి అనువదించవద్దని నేడుచెర్ల మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుత తరుణంలో వరికోత యంత్రాలు, బూడిద లారీలు, భారీ వాహనాలు పురప్రధాన వీధుల గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నాయని, అంతేకాకుండా రాత్రి వేళల్లో భారీ వాహనాలు తమ ఇష్టం వచ్చినట్టుగా అధిక స్పీడ్‌గా వెళ న్నాడంతో స్తంభాలపై నుండి వేలాడుతున్న సర్వీస్ వైర్లు తెగిపడి ప్రమాదాలకు దారితీస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా రాంపురం రోడ్‌లోని 6/26 కరెంటు స్తంభం వద్ద ఆదివారం సర్వీస్ వైరు తెగిపడి ఉంది. దానికి సప్లై కూడా వస్తుంది. ఒకవేళ అటువైపు ఎవరైనా వెళ్లి ఉంటే విద్యుత్ ప్రమాదానికి గురైయే వారిని పలు షాపుల యజమానులు తెలిపారు. కావున మున్సిపాలిటీ అధికారులు భారీ వాహనాలను పురవీధులకు అనుమతించవద్దని ఒకవేళ ప్రవేశిస్తే వెంటనే జరిమానాలు విధించి భారీ వాహనాలు రాకుండా అదుపు చేయాలని పుర ప్రజలు కోరుకుంటున్నారు.

వైభవంగా సత్యనారాయణ వ్రతం



నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్ నివాసంలో ఆదివారం వైభవంగా శ్రీ సత్యనారాయణ సామూహిక వ్రతం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు మున్సిపల్ చైర్మెన్ చాగంటి అనసూయ రాములు వ్రత కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కుటుంబ సభ్యులతో పాటు పిఏసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వరికొయ్యలను కాల్చితే భూసారం తగ్గుదల



- దిగుబడులు తగ్గుతాయంటున్న అధికారులు

నవతెలంగాణ-మునగాల

రైతులు కోతలు పూర్తి కాగానే అదే పనిగా వరి కొయ్యను తగుల బెడుతున్నారు. ఇలా వరి కొయ్య కాలుకు నిప్పు పెట్టడం సరైన పద్ధతి కాదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వరి కొయ్యలను కాల్చితే దుక్కిలో ఏలాంటి గడ్డి లేకుండా శుభ్రంగా వుంటుందనే ఆలోచనలో రైతులున్నారు. పొలం నాటువేసే సమయానికి బురదలో గడ్డి మురిగి పోదనే అపోహలో రైతులున్నారు. దుక్కి దున్నే సమయంలో ట్రాక్టర్‌కి పొలంపై వున్న వరిగడ్డి అడ్డు వస్తుందని రైతులనమ్మకం. దమ్ము చేసే నాటికి బురద పొలం నీట్‌గా వుండాలని రైతులు కొయ్యకు నిప్పు పెడుతున్నారు. వరి కొయ్యను కాల్చే అలవాటు రైతులకు రానురాను మరింత అధికమైంది. ఒకరైతు తన కొయ్య పొలానికి నిప్పు పెడితే అది గాలి వాటుగా ఆ ఏరియాలో వున్న పొలాలకు మొత్తం నిప్పంటుకుంటుంది. ఈ వరి కొయ్యలను కాల్చితే నష్టమనే విషయాలను వ్యవసాయ అధికారులు రైతులకు పలు సందర్భాల్లో అవగాహన కల్పిస్తున్నా వినిపించుకోవటం లేదు. అధి కారులు అలానే చెబుతారని కొట్టిపారేస్తున్నారు. ఇలాంటి చర్యల వలన ఏమాత్రం ప్రయోజనం వుండదనే అధికారుల హెచ్చరికలను రైతులు తుంగలో తొక్కుతున్నారు. కొయ్య కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోయో అవకాశం వుంది. ముఖ్యంగా నత్ర జని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి కూడా తగ్గి పోతుంది. భూమికి ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయని వ్యవసాయ శాఖ పెర్కొంవుంది. పంటలకు అవసరమైన ఖనిజలవణాలు దెబ్బతింటాయని సూచిస్తున్నారు. పొలాల్లో వుండే అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని తెలుపుతున్నారు. గాలి నేల కలుషితమవుతుంది. పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలు మరణిస్తాయి.

వరి కొయ్యను కాల్చవద్దు: ఏఓబుంగరాజు



రైతులు వరి కొయ్యకు నిప్పు పెట్టడం వలన పంట పోలాలకు నష్టం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బుంగరాజు సూచించారు. వరికొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పని సరిగా సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే వరి కొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. ఎరువుగా మారటంతో దిగుబడి పెరుగుతుంది. రైతులు గడ్డిని పొలంలో కలియదున్ని భూసారం పెంచుకోవాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య



నవతెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆసంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్లో ఉన్న నాలుగు విడతల డీఏను వెంటనే ప్రకటించాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల కు సంబంధించిన జీపీఎఫ్, టిఎస్ జిఎల్ఐ, గ్రాట్యూటీకి సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సప్లమెంటరీ బిల్లులైన సరెండర్ లీవ్, జీపిఎఫ్ రుణాలు, పార్ట్ ఫైనల్స్ మెడికల్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య మాట్లాడుతూ ఖమ్మం- వరంగల్ - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఓటరు నమోదుకు ఈనెల 23 నుండి నమోదు చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు సంబంధించి క్లెయిమ్స్ ను కచ్చితంగా నిర్ధారణ చేసి ఓటు హక్కును నిజమైన ఉపాధ్యాయులకు వచ్చేలా చూడాలని సూచించారు .ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఎన్ నాగేశ్వరరావు, బి ఆడం కే జ్యోతి, కే బాల సైదిరెడ్డి, ఎన్ వెంకటేశ్వర్లు, డి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

తొండ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు

- అఖిలపక్ష పార్టీలు డిమాండ్



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తొండ గ్రామాన్ని తిరుమలగిరి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని ఆదివారం అఖిలపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమై అఖిల పక్ష నాయకులు పలువురు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామాన్ని మున్సిపాలిటీలో చేర్చి అభివృద్ధిని అడ్డుకోవద్దని గ్రామంలో వేల మంది ప్రజలు ఉపాధి కూలి మీదనే ఆధారపడి జీవిస్తున్నారని మున్సిపాలిటీలో విలీనం చేసినట్లైతే ఉపాధి పోయి పస్తులుండే ప్రమాదం ఉందని ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని గ్రామ ప్రజల జీవనోపాధిని కాపాడలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభ్యుదయ కమిటీ అధ్యక్షుడు నీరటి ప్రవీణ్ కుమార్, భిక్షపతి, కృష్ణ, సాయికుమార్, రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లంల నాగరాజు,వేల్పుల వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గొలుసుల మల్లయ్య, నీరటి నవీన్, భూతం రవి, ఉమేష్,సైదులు, శ్రీకాంత్ సీపిఎం కార్యదర్శి వెంకటయ్య, సోమయ్య బీజేపీ నాయకులు వేల్పుల నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వెన్నెలకు సాంస్కృతిక సారథి పదవి ఇవ్వడం పట్ల హర్షం



నవ తెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ గొంతుకకు ఊతంగ నిలిచే తెలంగాణ సాంస్కృతిక సారధి పర్సన్ గా గద్దర్ కూతురు డాక్టర్ వెన్నెలను గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నియోజకవర్గం అధ్యక్షుడు దగ్గుబాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు మరుగున పడిపోతున్న జానపద కళలను వెలికి తీసుకువచ్చి తన ఆట పాటలతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన గద్దర్ కుటుంబానికి ఆ పదవి ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు

గ్రూప్-3 పరీక్షాకేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన గ్రూప్-3 రాత పరీక్షా కేంద్రాలను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పరిశీలించారు. పట్టణంలోని యస్వీ ఇంజ నీరింగ్ కళాశాల, యస్వీ డిగ్రీ కళాశాలలు, 60 ఫీట్స్ రోడ్డులలో ఉన్న పరీక్షా కేంద్రా లను ఆయన సందర్శించారు. పరీక్షా సరళిని, పరీక్షాకేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పరిశీలించారు. సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, పరీక్షా రాసే అభ్యర్థులకు, పరీక్షా సామాగ్రికి, సిబ్బందికి బరోసా, భద్రత కల్పించాలని అన్నారు. పరీక్షా పత్రాలు స్ట్రాంగ్ రూం కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఎస్పి వెంట డిఎస్పీ రవి, సిబ్బంది ఉన్నారు.

స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయం

డీఎస్పీ రవి



నవతెలంగాణ-సూర్యాపేట

నలభై రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించే అయ్యప్ప స్వాములకు శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని డిఎస్పీ రవి అన్నారు. శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శబరినగర్ లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పవిత్రమైన కార్తీక మాసంలో ఎటువంటి దానం చేసినా పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి సభ్యులు యర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, అంతటి విజయ్,టివి 9 శేఖర్, తోట నర్సయ్య, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, లక్ష్మణ్, ప్రకాష్, దేసోజు నాని తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపితే కఠిన చర్యలు

- నడిగూడెం ఎస్సై అజయ్‌కుమార్



నవతెలంగాణ-కోదాడరూరల్

వాహనాదారులు లారీలు ట్రాక్టర్లు కార్లు ద్విచక్ర వాహనాలు రోడ్డుకు అడ్డగోలుగా నిలుపుతున్నారని అలా ఇష్టానుసారంగా వాహనాలను నిలిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నడిగూడెం మండల సబ్ ఇన్స్పెక్టర్ జి అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యంగా రోడ్డుకి అడ్డంగా వాహనాలు నిలిపి రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ట్రాక్టర్లు కార్లు లారీలు వరికోత మిషన్లు ద్విచక్ర వాహనాల ద్వారా ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. వరి కోత మిషన్ డ్రైవర్లు విద్యుత్ లైన్ వైర్లను చూసుకోవాలని రాత్రి సమయంలో వరి కోతను ఆపి మరుసటి రోజు కొనసాగించాలన్నారు. రైతులు వడ్ల బస్తాలు వరి ధాన్యాన్ని రోడ్డుకి పైన పోయే వద్దన్నారు. నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వాహనాలు నడపడం రాత్రి వేళలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దని కుటుంబానికి దూరం కావద్దన్నారు.

కలిసి కట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

- కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుడిబండలో గ్రామాభివృద్ధిపై నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారం తో ప్రాధాన్యత బట్టి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్లస్థలాలు, విద్యుత్ సమస్యపరిష్కారం, పించన్లు, పోస్టల్ లో జీవిత భీమా కల్పించే విదంగా పని చేద్దామని అన్నారు. దీనికోసం గ్రామంలో 10 మందితో కమిటీ వేసినట్లు ఆయన తెలిపారు. అదే విదంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం డి రఫీ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి, తుమాటి నాగిరెడ్డి, నారోతమ రెడ్డి, పులి రాజారావు, హాసన్ అలీ ,మాదాసు నాగరాజు, సిద్ధయ్య, ప్రేమ్చంద్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



కళాకారుడిగా కొట్టె శ్రీధర్ సేవలు ప్రశంసనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కళాకారుడిగా కొట్టే శ్రీధర్ సేవలు ప్రశంసనీయమని జన చైతన్య కళామండలి రాష్ట్ర కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అన్నారు. ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన కళాకారుడు కొట్టే శ్రీధర్ ప్రథమవర్ధంతిని పురస్కరించుకొని బీజేపీ మండలఅధ్యక్షుడు పూజారి కుమారస్వామితో కలిసి ఆదివారం తూర్పుగూడెం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య కళామందిర్ సభ్యులు, అమరేందర్, నిఖిల్, మధు, నాగార్జున, కుమార్, కర్ణాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.



డబ్బులడిగితే ఇవ్వనందుకు తన భర్తను కొట్టి చంపారని ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

డబ్బులు అడిగి ఇవ్వనందుకే కర్రతో తన భర్త యాదగిరిని వడ్లకొండ నాగరాజు కొట్టి చంపాడని మృతుని భార్య మజ్జిగ అంజమ్మ ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.యాదగిరిగుట్ట సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని రఘునాథపురంకు చెందిన మజ్జిగ యాదగిరి(57) ఈనెల 16న వ్యవసాయ బావి నుండి తిరిగి వస్తుండగా అదేగ్రామానికి చెందిన వడ్లకొండ నాగరాజు తన డబ్బులు ఇవ్వాలని అడిగాడు.యాదగిరి ఇవ్వక పోవడంతో కర్రతో తలపై దాడి చేశాడు.తీవ్రగాయాలవ్వడంతో యాదగిరి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతురాలి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తికి ..

రూ.500 కోట్ల నిధులు విడుదల చేయాలి

- 20న జిల్లా కేంద్రంలో సామూహిక నిరసన దీక్ష
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కోసం రూ.500 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిధుల విడుదల కోసం ఈనెల 20వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు బజార్ దగ్గర నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్షలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఆదివారం సీపీఐ(ఎం) ఇంటింటి కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడానికి నిర్మాణం చేపట్టిన బస్వాపూర్ ప్రాజెక్టు చివరిదశలో ఉన్నదన్నారు.గత పాలకులు నిర్వాసితులను ఆదుకోవడంలో విఫలమైతే ఈ ప్రభుత్వం కూడా నిర్వాసితులను ఆదుకునే విషయంలో,



ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో ఉదాసీనతతో వ్యవహరిస్తుందని విమర్శించారు.గతంలో రిజర్వాయర్‌లో కొన్ని నీళ్ల నింపడంతో బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, రాయగిరి చెరువులు నింపడం వల్ల ఆయా గ్రామాల రైతులకు సాగుకు నీరు ఉపయోగపడిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బసవపురం రిజర్వాయర్ లోకి చుక్కనీరు కూడా తేవడం లేదన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి యాదగిరిగుట్ట మండలాలకు సంబంధించిన చెరువులు మాత్రం నింపుతున్నారని, మరి ఈ ప్రాంతంలో ఎందుకు చెరువులను నింపడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం నీటితో ఈ ప్రాంత చెరువులను కూడా నింపాలని కోరారు.ముంపు గ్రామాలకు నష్టపరిహారంతో పాటు, ప్రాజెక్టు పూర్తి కోసం కూడా నిధులు విడుదల చేయాలని, వీటి సాధన కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ముంపు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండాఅశోక్, గ్రామ కార్యదర్శి కూకుట్ల కృష్ణ పాల్గొన్నారు.

అధిక బిల్లుల చెల్లింపుపై ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మెటీరియల్ అధిక బిల్లుల చెల్లింపులో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజు నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులు ఆదివారం చెప్పారు.సరైన పత్రాలు సమర్పించకపోతే రికవరీ చేయాలని చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.అదేవిధంగా మస్టర్‌లో కూలీలకు డబ్బుల చెల్లింపు విషయంలో రూ.24,161 తేడా వచ్చినట్లు తెలిపారు.వాటిని కూడా రికవరీ చేయాలన్నారు.ఉపాధిహామీ చట్టంలో భాగంగా రాజపేట మండలంలో గతేడాది ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ సంవత్సరం మార్చి 31వరకు జరిగిన పనులపై అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించి, తుది నివేదిక 16వ తేదీ రోజున ప్రజా వేదిక నిర్వహించి వివరాలు వెల్లడించారు.ఇందులో 23 గ్రామాల్లో రూ.3.24 కోట్ల పనులు జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్, ఏపీవో మందడి ఉపేందర్‌రెడ్డి, అంబుడ్స్ మెన్ వీరమళ్ళు, ఎస్‌టి ఎం.దత్తు, ఎస్ఆర్‌పీ రమేశ్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీవో ఆవులకిషన్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు..

ముదిరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా బాలరాజు

నవతెలంగాణ-రాజపేట



యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రఘునాథపురం మాజీ ఉపసర్పంచ్ బత్యం బాలరాజు నియమితులైనట్లు ఆ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పులి చంద్రమౌళి తెలిపారు.ఆదివారం ఆయన వివరాలు చెబుతూ జిల్లా ఉపాధ్యక్షుడిగా, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల హరినాథ్‌కు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో జిల్లాలోని ముదిరాజ్ సోదరుల అభ్యున్నతికి పాటు పడ్తామన్నారు. అంకిత భావంతో పనిచేస్తామని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ, కులబంధువులకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ రాష్ట్రానికి నిధులు ఇవ్వకపోగా అభివృద్ధిని అడ్డుకుంటుందా...?

నవతెలంగాణ-రామన్నపేట

మూసీనదిని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన మంచినీటి నదిగా మార్చడానికి కేంద్రంలోని బీజేపీ రాష్ట్రానికి కావాల్సిన నిధులు ఇవ్వకపోగా అభివృద్ధిని



అడ్డుకునే ప్రయత్నం చేయడం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.హైదరాబాద్ మధ్య గుండా ప్రవహిస్తున్న మూసీనదిమురికి కోపంగా మారి అస్తవ్యస్తంగా తయారైం దన్నారు.మూసీనదిని కాపాడడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఆ క్రమంలో మూసీ చుట్టుపక్కల ఉన్న ఇండ్లను తొలగిస్తూ వారికి ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టిస్తున్నప్పటికీ బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసి ప్రక్షాళనకు అడ్డుపడడం తగదన్నారు. వీలైతే కేంద్రం నుంచి మూసీనది ప్రక్షాళనకు నిధులు ఇప్పించాలని, ఇండ్లు కోల్పోతున్న పేదలకు కేంద్ర ప్రభుత్వం పక్షాన సహాయం అందించకుండా బస్తీ నిద్రపేరుతో నాటకాలు ఆడడం ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. కేంద్రం సబర్మతి, గంగా నదులను ప్రక్షాళన చేసిన సందర్భంలో ఇలాంటి నిద్రలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో అభివృద్ధి చేయకుండా బీజేపీ అడ్డుపడుతుందని, ఎలాగైనా గద్దెనెక్కాలని రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని రామన్నపేట, ఇంద్రపాలనగరం గ్రామాలలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు కప్పల బలరాం వివాహానికి, మండలంలోని కుమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మోటే రవీందర్ కూతురు మండలకేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షులు మహ్మద్ జమీరోద్దీన్, నాయకులు ఎండి అక్రమ్, కేశవదాసు ఉదయ్, గోపగోని సహదేవ్, నాయకులు మల్లంమల్లేష్, జాన్‌ఖాన్, వడ్లకొండ మల్లేష్, రాధారపుమహేష్, మేకలనరేష్, రుద్రాల విక్కీ, సాయి, పబ్బు మచేందర్ తదితరులు ఉన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుని కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్నగౌడ్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి ప్రభుత్వవిప్ బీర్ల అయి లయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది.మంజూరైన చెక్కును కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి చేతులమీదుగా లబ్దిదారుడు పోల్కం శేషయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ సభ్యులు గణగాని నర్సయ్య, కాంగ్రెస్ మండల నాయకులు జినుకల కనకయ్య,బద్దం నాగార్జున్ ఒడ్డి,మాజీ సర్పంచ్ సుధగాని పాండు, ఎండి, సమీర్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, యూత్ కాంగ్రెస్‌టౌన్ అధ్యక్షుడు కొనతంనరేందర్‌రెడ్డి, బీసురాహుల్, నరేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం)కు విరాళాలిచ్చి ఆదరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-మోత్కూర్

నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం)కు ప్రజలు ఆర్థిక సహాయ, సహకారాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కోరారు.మోత్కూర్ మండలం పాటిమట్ల



గ్రామంలో ఆదివారం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో మూసీ మురికినీటి సమస్యపై, జిల్లా ప్రజా సమస్యలపైన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నెల రోజులపాటు పాదయాత్ర నిర్వహించి పోరాడింది జిల్లాలో ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు.కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో రెండు రోజులపాటు వంటవార్పులతో నిద్రలు చేసి ప్రభుత్వాన్ని మేల్కొల్పిందని గుర్తు చేశారు.మూసీనీటి కాలుష్యాన్ని అరికట్టాలని-ప్రత్యామ్నాయ గోదావరి నీటిని అందించాలని బునాదిగాని కాలువ , భీమలింగం, పిలాయిపల్లి కాలువల సాధన కోసం వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు.దేశవ్యాప్తంగా బీజేపీ రైతు , కార్మిక వ్యతిరేక చట్టాలపై ,కార్పొరేట్ విధానాలపై పోరాటాలు నిర్వహించడంలో తమ పార్టీ ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ 15,16,17వ తేదీల్లో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.డిసెంబర్ 15 న వేలాదిమందితో బహిరంగ సభ సమీకరణకు, మహాసభలకు, జిల్లా వ్యాప్త ఉద్యమ నిర్వహణకు ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు.ప్రజలంతా ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీసభ్యులు రాచకొండ కనకయ్య, కురిమేటియాదయ్య, దొండ నాగరాజు, మెతుకు అంజయ్య, బండిరవి, పిట్టలచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేలో విధానాలు మార్పు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీసీ కులగనన సర్వే పేరుతో ప్రజలను 200 ప్రశ్నలు అడిగి, ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విధానాలు మార్పు చేయాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గతంలో రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర సర్వే చేసినప్పుడు , వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉండాలని, భూముల ఇతర వివరాలు ప్రభుత్వానికి చెప్పవద్దని చెప్పిన వ్యాఖ్యలు గతంలో విన్నామన్నారు.అధిక ప్రశ్నల కారణంగా గ్రామాలలో న్యూమరేటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజలు వ్యక్తిగత వివరాలు చెప్పమని, ఏ బ్యాంకులో ఏ ఖాతా ఉంటే నీకెందుకు అని , వ్యక్తిగత వివరాలు చెప్పమంటే, చెప్పమని, తిరగబడుతున్నారని చెప్పారు. ప్రజల నుండి పూర్తి వ్యతిరేకత ఉందని తెలిపారు. కులగనన పద్ధతి ప్రకారం చేయాలని సూచించారు.కులగణన సర్వేను నిర్వీర్యం చేయడానికి రేవంత్‌రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.కులగణన ఈ విధానాలపై అఖిలపక్ష కమిటీతో సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని చౌళ్లరామారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు సందర్శించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో కలిసి కొనుగోలుకేంద్రానికి తీసుకొచ్చిన ధాన్య నాణ్యతను, మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమశాతాన్ని పరిశీలించారు. నాణ్యతాప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి మ్యాచర్ వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. పలువురు రైతులు ధాన్యంపై పట్టాలు కప్పి ఆరబెట్టకపోవడంతో వారి వివరాలు అడిగి రైతులకు ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ చేసి ప్రతి రైతు తమ తమ ధాన్యాన్ని మ్యాచరు వచ్చే విధంగా ఆరబెట్టి తమధాన్యాన్ని త్వరితగతిన అమ్ముకోవాలని సూచించారు. దళారులకు అమ్మకుండా ప్రభుత్వం నిర్వహించే కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి దొడ్డు వడ్లకు రూ.2300, సన్నవడ్లకు రూ.2320తో పాటు రూ.500 బోనస్ పొందాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాలిగౌరారం మండలం గురుజాల నుంచి అడ్డ గూడూరు మండలం చౌళ్ళరామారం వరకు రూ.16 కోట్లతో రోడ్డు మంజూరు చేశా నన్నారు.మానాయికుంట మూసీనదిపై అతితొందరలో చెక్‌డ్యాం కట్టే విధంగా కృషి చేస్తానన్నారు.అడ్డగూడూరులో ఐటీఐ కాలేజ్,రేపాక(డి



)గ్రామంలో 185 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్కును నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ ఇందుర్తి వెంకటరెడ్డి, అశోకరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కడియం పరమేష్, శేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, అడ్డగూడూర్ ఏవో పాండురంగాచారి, ఏఈఓ అక్షర, ఏపీఎం వెంకటేశ్వర్లు, వీవీఏ తోట సుజాత, రమా, రైతులు లింగమల్లు, బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సదాశివ ట్రేడర్స్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ముక్కముల సత్తయ్య ఏర్పాటుచేసిన శ్రీసదాశివ ట్రేడర్స్ (ఫెర్టిలైజర్) షాప్‌ను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వ్యాపారంలో నమ్మకం, సహనం చాలా ముఖ్యమని, నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయిస్తూ రైతుల యొక్క నమ్మకాన్ని పెంచు కోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు బొక్క మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, గొరిగే నర్సింహ, వేమవరం సుధీర్ బాబు, నాయకులు కన్నెబోయిన బలరాం, మిర్యాల మల్లేష్, బొడ్డు అల్లయ్య, కూనూరు ముత్తయ్య, గంగుల రాఘవరెడ్డి, బుర్ర శ్రీశైలం, బాలగోని శివ, ఆవుల శ్రీధర్, అంతటి మల్లేష్, బాసాని రాజు, రామిణి లక్ష్మణ్, ప్రమోద్‌కుమార్, బద్రీనాథ్, కళ్లెం స్వామి, మంద ఉదయ్, కర్రె శ్రీను, తాడూరి శ్రీను పాల్గొన్నారు.



ఆర్‌కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని జమ్మాపురం గ్రామంలో శ్రీ ఆర్‌కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 114 ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్ మాట్లాడుతూ పల్లెపల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు షుగర్, బీపీ, న్యూరోపతి, బీఎండీ పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.స్వయంగా ముందుకు వచ్చి తమ గ్రామం కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన జోజప్పని ఈ సందర్భంగా డాక్టర్‌ను గ్రామపెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, మాజీ సర్పంచ్ పసల జ్యోతి, స్క్రీన్ ఎన్జీవో ఆరోగ్యయ్యా, కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు సుధాకర్, మహిళా కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షురాలు ప్రసన్న, గ్రామ పెద్దలు ఉర్దయ, స్వరూపారాణి పాల్గొన్నారు.

కక్కిరేణి గ్రామస్తులకు రోడ్లు బాగు చేసి బస్సులు నడపరా...!

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డును పునర్ నిర్మించి, ప్రజల సౌకర్యార్థం బస్సులు నడపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వఅధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్కిరేణి గ్రామానికి నలుదిక్కుల రోడ్లు ఉన్న ప్రయాణించడానికి వీలు లేకుండా గుంతలమయంగా మారిం దన్నారు.తప్పనిసరి పరి స్థితులలో ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవు తున్నారని తెలిపారు. చిట్యాల, రామన్నపేట నుండి కనీసం ఉదయం, సాయంత్రం బస్సు లేక అవసరాల రీత్యా ఇతర పట్టణాలకు ప్రజలు వెళ్లాలంటే అనేక ఇక్కట్లు పడుతున్న పాలకులు చోద్యం చూస్తున్నారని విమర్శి ంచారు. మండలకేంద్రంలో ఉన్న ఇంటర్, డిగ్రీ చేయాలకున్న విద్యార్థులు బస్సులు లేవన్న కారణంతో ఆటోలలో వెళ్లలేని పరిస్థితులలో చదువు మానేస్తున్న సందర్భాలు న్నాయన్నారు.ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామంలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం చెత్త బండి కూడా ఇంటింటికి తిరగడం లేదన్నారు.ప్రత్యేకఅధికారి స్పందించి గ్రామంలో పలు అధికారులతో కలిసి గ్రామసభ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, వేముల సైదులు, గ్రామశాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య కృష్ణ నరేందర్, నర్సింహ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు సేవాదళ్ ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

సేవాదళ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవలు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సేవాదళ్ వాలంటరీ గ్రామస్థాయి, మండల బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ గాంధీభవన్ ప్రక్కన ఉన్న ఇంద్రభవన్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వెంకటేశ్, జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ సామర్ల రవీందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి మజార్, సేవాదళ్ మహిళా జిల్లా అధ్యక్షులు సప్పిడి శిరీష, ఉమారాణి, శ్రీలత, టౌన్‌ఇన్‌చార్జి సోమ రవీందర్‌రెడ్డి, డాకుర్ ప్రకాష్, శనిగల ఉపేందర్ పాల్గొన్నారు.

బెస్ట్ టీచర్ ఇన్స్పరేషన్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి, జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పారుపల్లి చెందిన శశికుమార్‌లకు బెస్ట్ టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు ఆదివారం అందుకున్నారు.శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారు హైదరా బాదులోని భాస్కర ఆడిటోరియంలో ఈ అవార్డును ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ చేతుల మీదుగా అందజేసి సత్కరించి అభినందించారు.



నేడు మోత్కూర్ మెయిన్‌రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలో సోమవారం టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.5కోట్ల వ్యయంతో అంబేద్కర్ చౌరస్తా నుండి బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వరకు మెయిన్‌రోడ్ నిర్మాణపనులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించనున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్‌పట్టణఅధ్యక్షుడు గుండగోనిరామచంద్రుగౌడ్ ఆదివారం తెలిపారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని కోరారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవైస్ చిస్తీ

నవతెలంగాణ-భువనగిరి

గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మెన్ అవైస్‌చిస్తీ నూతనంగా నియామకం అయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.తన నియా మకానికి సహకరి ంచినం దుకు కృతజ్ఞతలు తెలి పారు.జిల్లాలో గ్రంథా లయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



స్కూటీలోకి దూరిన తాచుపామును చంపిన స్థానికులు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రానికి చెందిన బోయిని యాకయ్య, తన స్కూటీని ఇంటి ముందు పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లి, తిరిగి బయటికి వచ్చి తన స్కూటీని స్టార్ట్ చేసే క్రమంలో పాము బుసలు కొడుతున్న శబ్దం వినపడడంతో, భయానికి లోనైన యాకయ్య, తన స్కూటీని వదిలేసి పక్కకు వెళ్లిపోయాడు. ఇరుగుపొరుగు వారిని పిలిచి విషయాన్ని వివరించాడు.అక్కడ వున్నా, యువకులు ఆ స్కూటీని మున్సిపల్ కార్యాలయం ఖాళీ స్థలంలోకి తీసుకెళ్లి పామును చూసి దాన్ని బయటికి తీసి చంపేశారు.దీంతో అక్కడ ఉన్న స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | నవంబర్ 18, 2024 | www.navatelangana.com

పట్టణ అభివృద్ధి ధ్యేయం



- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణఅభివృద్దేధ్యేయంగా నిధులు మంజూరు చేయిస్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి మున్సిపల్ పరిధిలో రూ.163 లక్షల నిధులతో చేపడుతున్న 16 అభివృద్ధి పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. పట్టణంలో అన్ని వార్డుల్లో మౌలికవసతులను అంచెలవారీగా కల్పిస్తామని తెలిపారు. సీసీరోడ్లు, డ్రయినేజీలు నిర్మిస్తామని చెప్పారు.నాణ్యతాప్రమాణాలతో ఈ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.పుర అధ్యక్షుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్ గంగభవాని, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తాడూరు నర్సింహ, కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బిరుకూరి ప్రదీప్‌ను అభినందించిన ప్రధాని

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన, ఆలేరు పట్టణానికి చెందిన బిరుకూరి ప్రదీప్ మూడు దేశాల పర్యటనలో భాగంగా నైజీరియా రాజధాని, అంబుజా చేరుకున్న ప్రధానమంత్రిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.భారత కమ్యూనిటీ ప్రజలతో కలిసి త్రివర్ణ పతాకాలు చేతబూని డప్పు వాయిద్యాలతో, బాలికా సాంస్కృతిక నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రదీప్ ని అభినందించారు. కిలిమంజారో ఫొటోపై ప్రధాని ఆటోగ్రాఫ్ చేశారు. వృత్తిరీత్యా ప్రదీప్ నైజీరియాలో పనిచేస్తున్నాడు.



పుస్తకం.. జీవితానికి ఒక రూపం..

- ప్రతిభా పాటవాలు చాటుతున్న ఎంజీయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు
- యుజిసి నెట్ ఫలితాల్లో ఎంజీయూ విద్యార్థుల ప్రభంజనం
- పుస్తక పఠనం జ్ఞాపకశక్తిని పెంచుతుంది
- ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఎంజీయూ ఉపకులపతి

పుస్తక పఠనం ఒక కల. మరొకరికి అభిరుచి..పుస్తకాలు జీవితాన్ని మారుస్తాయి, చరిత్రను తెలుపుతాయి. భవిష్యత్‌ను నిర్దేశిస్తాయి. పుస్తకాలను నమ్ముకుని ప్రణాళికతో ప్రయత్నం చేస్తే సాధించనిదంటూ ఏమీ ఉండదు.. అందుకు విద్యాలయాల్లో అధ్యాపకుల తోడ్పాటు తోడైతే మరెన్నో విజయాలు సాధిస్తారు విద్యార్థులు. అలాంటి ప్రోత్సాహం, గ్రంథాలయ తోడ్పాటుతో ప్రభుత్వ విశ్వవిద్యాలయంలోని యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్న వారు ఎంతో మంది ఉన్నారు. 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగాల మేళాలో ప్రతిభాపాటవాలు కనపరిచారు. దీనంతటికీ విశ్వవిద్యాలయం గ్రంథాలయ వాతావరణం, అక్కడి అధ్యాపకుల మార్గదర్శకమే కారణం. దీనిపై "నవ తెలంగాణ" ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయాన్ని 2017 ఫిబ్రవరి 12న అప్పటి తెలంగాణ విద్యాశాఖ మంత్రి ప్రారంభించారు. ఈ గ్రంథాలయ భవనం వికర్ణ ఆకారంలో 27600 చ.అ.(2566.3 చ.మీ), ప్రశాంత వాతావరణంలో విస్తరించి ఉంది. నలుగురు గ్రంథాలయ పాలకులు ఆర్ట్స్ సైన్స్ విభాగాల విద్యార్థులకు నిత్యం సేవలందిస్తున్నారు. లైబ్రరీలో దాదాపు 39000 పుస్తకాలు ఉన్నాయి. అంతర్జాతీయ పత్రికలు అందుబాటులో ఉంటాయి. అండర్-గ్రాడ్యుయేట్, పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యార్థులు, రీసెర్చ్‌స్కాలర్లు, ఫ్యాకల్టీ సభ్యులు, విశ్వవిద్యాలయంలోని ఇతర ఉద్యోగులు లైబ్రరీ సభ్యులుగా



నమోదు చేసుకున్నారు

ప్రతిభాపాటవాలు చాటుతున్న ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆలువాల రవి, కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ తెలిపారు. ఈ సంవత్సరం జరిగిన వివిధ పోటీ పరీక్షలలో చాలా మంది ఉద్యోగాలు సాధించారని చెప్పారు. కళాశాలలోని వివిధ శాఖలకు చెందిన విద్యార్థులు డీఎస్సీ, గురుకులాలలో వివిధ స్థానాల్లో ఉపాధ్యాయ పోస్టులు సాధించారు. అందులో ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కాటమరాజు సాయికుమార్, సోమిరెడ్డి, జాన్‌రెడ్డి, శివకుమార్, గురుకుల జేఎల్ ఉద్యోగం సాధించారు. మహమ్మద్ రఫీ టీజీటీ ఉద్యోగం సాధించారు. తెలుగు డిపార్ట్‌మెంట్‌కు చెందిన వేముల శేఖర్ గురుకుల టీజీటీ పీజీటీ, డీఎస్సీలో టీచర్ ఉద్యోగం కూడా సాధించాడు. ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన రాకేష్, శివరామకృష్ణ, బి.శిరీష ఉద్యోగాలు సాధించారు. అదేవిధంగా తెలుగు డిపార్ట్‌మెంట్‌కు చెందిన వేముల శేఖర్‌తో పాటు వి.కుమార్, హరికృష్ణ ఉద్యోగం సాధించారు. హిస్టరీ అండ్ టూరిజంకు చెందిన మౌలాలి డీఎస్సీలో ఉద్యోగం సాధించాడు. సైకాలజీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన బాలరాజు డీఎస్సీలో ఉద్యోగం సాధించారు.

మట్టి లో మాణిక్యాలు ఎంజీయూ ఆర్ట్స్ కళాశాల విద్యా ర్థులు

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో చదివిన విద్యార్థులు. పుస్తక పఠనం ద్వారా వివిధ రంగాలలో తమ ప్రతిభ పాటవాలను కనపర్చి విజయాలు సాధిస్తున్నారు మట్టిలో మాణిక్యాలుగా నిలిచారు.ఈ సంవత్సరం జరిగిన వివిధ పోటీ పరీక్షలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభాపాటవాలు కనబరిచారు. కళాశాలలోని వివిధ శాఖలకు చెందిన విద్యార్థులు డీఎస్సీ, గురుకులాలలో వివిధ స్థానాల్లో ఉపాధ్యాయ పోస్టులు సాధించారు.అందులో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ కు చెందిన కాటమరాజు సాయికుమార్, సోమిరెడ్డి, జాన్‌రెడ్డి, శివకుమార్ గురుకుల జేఎల్ ఉద్యోగం సాధించారు.మహమ్మద్ రఫీ టీజీటీ ఉద్యోగం సాధించారు. తెలుగు డిపార్ట్మెంట్ కు చెందిన వేముల శేఖర్ గురుకుల టీజీటీ పీజీటీ , డీఎస్సీ లో టీచర్ ఉద్యోగం కూడా సాధించాడు. రీసెంట్‌గా వెలువడిన డీఎస్సీ ఫలితాలలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ కు చెందిన రాకేష్, శివరామకృష్ణ, బి.శిరీష ఉద్యోగాలు సాధించారు. అదేవిధంగా తెలుగు డిపార్ట్మెంట్‌కు చెందిన వేముల శేఖర్‌తో పాటు వి.కుమార్ హరికృష్ణ లు తెలుగులో ఉద్యోగం సాధించారు. హిస్టరీ అండ్ టూరిజంకు చెందిన మౌలాలి డీఎస్సీలో ఉద్యోగం సాధించాడు.సైకాలజీ డిపార్ట్మెంట్‌కు చెందిన బాలరాజు డీఎస్సీలో ఉద్యోగం సాధించారు..

పుస్తక పఠనంతో ..యూజీసీ నెట్ ఫలితాల్లో ఎంజీ యూనివర్సిటీ విద్యార్థుల ప్రభంజనం

విశ్వవిద్యాలయంలో ఉన్న గ్రంథాలయ ప్రభావంతో ఇటీవల వెలువరించిన యూజీసీ నెట్ ఫలితాల్లో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు ముగ్గురు యూజీసీ నెట్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించారు.వీరిలో తెలుగు డిపార్ట్మెంట్‌కు చెందిన లింగరాజు, పాట్ల మహేష్, విభూతి శ్రీనులు నెట్టు సాధించారు. మిగతావారు జి.అనిల్‌కుమార్,లోకేందర్, మల్లేష్, రమ్య, వి.కుమార్ తెలుగులో పీహెచ్‌డీలో అడ్మిషన్ పొందడానికి అర్హత సాధించారు. అలాగే ఇంగ్లీష్ డిపార్ట్మెంట్‌కు చెందిన చంటినాయక్ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్‌కు చెందిన కే.అనిల్‌కుమార్ హిస్టరీ అండ్ టూరిజంకు చెందిన వివేక్, బాలకృష్ణలు పీహెచ్‌డీలో అడ్మిషన్ పొందడానికి అర్హత సాధించారు.

పుస్తక పఠనం జ్ఞాపకశక్తిని పెంచుతుంది
ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఎంజీయూనివర్సిటీ ఉపకులపతి



పుస్తక పఠనం ప్రతి మనిషికీ విజ్ఞానంతో పాటు జ్ఞాపక శక్తిని పెంచుతుంది. దృశ్య శ్రావణంతో చూసినది విన్నది మర్చిపోవచ్చు. ఒకేసారి నాలుగు పుస్తకాలను చదవొచ్చు. పుస్తక పఠనంతో పాటు రాయడాన్ని ప్రయత్నిస్తే 100సార్లు చదవడం కన్నా ఒకసారి విశ్లేషించుకుంటూ నోట్స్ రాయడం ఉపయోగంలోకి వస్తుంది. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభ చాటడం ఆనందదాయకం. విశ్వవిద్యాలయాలు వారి భవిష్యత్‌కు బాటలు వేస్తాయి.

పుస్తక పఠనం నా జీవిత రేఖలను మార్చేసింది
వేముల శేఖర్, విద్యార్థి



పుస్తక పఠనంతో నా జీవితరేఖలను మార్చేసుకున్న. నా విజయం రహస్యం పుస్తక పఠనమే. నేను 2020 -22లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు పూర్తి చేశాను. 2022లో యూజీసీ నెట్ క్వాలిఫై అయ్యాను. 2023 సంవత్సరం యూజీసీ నెట్ జెఆర్ఎఫ్ సాధించాను. 2023లో జరిగిన గురుకుల రిక్రూట్‌మెంట్‌లో టీజీటీ, పీజీటీగా ఎంపికయ్యాను. అలాగే, 2024లో జరిగిన డీఎస్సీ పరీక్షలో లాంగ్వేజ్ పండిట్ తెలుగు, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు ఎంపిక అయ్యాను. తల్లిదండ్రులు, గురువులు ప్రోత్సాహంతో 4 ఉద్యోగాలు సాధించగలిగాను. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహించేవారు. ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదవడం, సొంతంగా నోట్స్ ప్రిపేర్ చేసుకోవడం చేశాను. తెలియని అంశాలను అధ్యాపకులను అడిగి తెలుసుకునేవాడిని. ప్రతి అంశాన్నీ కులంకషంగా చదివే వాడిని. నాకు నెట్ సాధించడానికి ప్రోత్సాహకం కలిగించిన తెలుగుశాఖ అధ్యక్షులు అరుణప్రియ, అదేవిధంగా నర్సింహ, ఆనంద్, మద్దిరాల సత్యనారాయణ, అనిత కుమారి ఎల్లవేళలా గైడెన్స్ ఇస్తూ కొన్నిసార్లు మేము పరాజీతలమైనప్పటికి ధైర్యనిస్తూ మాలో ఉత్సాహాన్ని నింపారు. మమ్మల్ని విజయపథం వైపు పయనించేలా చేసిన మా గురువులందరికీ పాదాభివందనాలు.

సీపీఐ(ఎం) మండల కార్యాలయం ప్రారంభసభను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శివర్గసభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-కేతేపల్లి



ఈ నెల 24తేదీన భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసినటువంటి యోధులు నకిరేకల్ మొట్టమొదటి ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి పేరు మీద నిర్మిస్తున్న సీపీఐ(ఎం) మండల కార్యాలయం భవన ప్రారంభ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు పురిటిగడ్డయిన కేతేపల్లి మండలకేంద్రంలో నిర్మించిన ఆ పార్టీ కార్యాలయయాన్ని ఆదివారం పార్టీ నాయకులు సందర్శించారు.జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ ఈ నెల 24/11 /2024 తారీఖున భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన నకిరేకల్ మొట్టమొదటి ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి పేరు మీద కేతేపల్లిలో నిర్మించిన ఎన్ఎస్ఆర్ భవన్ ప్రారంభసభను జయప్రదం చేయాలని కోరారు. కేతేపల్లి ఎనిమిదవ మండల మహాసభలను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ.చినవెంకులు,మండలకార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాజీ మండల కార్యదర్శి లక్కపాక రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, గుండగాని శ్రీను, జటంగి పిచ్చయ్య పాల్గొన్నారు.

ఇంటింటికి సీపీఐ(ఎం)ను ఆదరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఇంటింటికి సీపీఐ(ఎం)ను ఆదరించి ఆర్థిక సహకారం అందించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి కోరారు.ఆదివారం మండలకేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో సీనియర్ నాయకులు దొంతగానిపెద్దులు అధ్యక్షతన నిర్వహించిన ఆపార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.డిసెంబర్ 15,16,17వ తేదీలలో పోరాటాల పురిటి గడ్డెన చౌటుప్పల్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా 3 వ మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. మహాసభల ఆవశ్యకతను వివరిస్తూ ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ ఎం కు హార్దిక సహకారం అందిస్తూ ఆదరించాలని కోరారు. భవిష్యత్తులో పాలకవర్గాలు అనుసరించే ప్రజావ్యతిరేక చర్యలపై మరిన్ని ఉద్యమాలు నడిపేందుకు సిద్ధమవుతుందన్నారు.గత మహాసభ నిర్ణయాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్త వ్యాలను నిర్ణయించుకొనేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి దోడ యాదిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి,కార్యదర్శివర్గ సభ్యులు పిట్ట రాములు, మల్లెపల్లి లలిత,జనిగల నరసింహ,సభ్యులు దోనూరు



నిర్మల,కేశిరెడ్డి జయమ్మ,కుకుడాల మంగమ్మ, గుండు జంగయ్య,కడతాల భిక్షం,శివశెట్టి లాలయ్య, గుజ్జ మాజీ సర్పంచ్ చాడ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం గుడిపల్లి మండల పరిధిలోని పలుగు చెరువులో మత్స్య శాఖ అధికారి ఎం.మారయ్యతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమన్నారు. చేపపిల్లల పంపిణీ వల్ల భవిష్యత్‌లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురువాలని ఆకాంక్షించారు. ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి,జిల్లా



కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన యల్లయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోడీయ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెరమటి సతీష్ రెడ్డి, నాయకులు కొసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్రరెడ్డి, రామలింగం, శీలం శేఖర్ రెడ్డి,కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి నీలం శ్రీనివాస్ యాదవ్, భూతం సైదులు, దామోదర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలకృష్ణ చౌహాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు తదితరులు పాల్గొన్నారు.

మూసీప్రక్షాళనను అడ్డుకుంటే నల్లగొండ నుండే పోరాటం

- బీజేపీ చేసేది మూసీ నిద్ర కాదు... తీర్థయాత్రలు
- ద్వంద వైఖరితో మాట్లాడుతున్న ఈటల రాజేందర్
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



మూసీప్రక్షాళన అడ్డుకుంటే నల్లగొండ ప్రాంతం నుండి పోరాటం ప్రారంభమవుతుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ చేసేది మూసీనిద్ర కాదని, తీర్థయాత్రలు చేస్తుందన్నారు.మూసీ పక్కన పడుకోకుండా ఎక్కడో నిద్ర చేసి మూసీ నిద్ర అని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. మూసీ నిద్ర చేసిన వారు ఆ నోటితోనే ముఖం కడుక్కొని, ఆ నీటితోనే స్నానం చేయా లన్నారు.బీజేపీ ఇతరరాష్ట్రాలలో నదుల ప్రక్షాళన చేయట్లేదా అని ప్రశ్నించారు.అక్కడ ఇండుల కూల్చడం లేదా. అన్నారు. వాటిపై కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రక్షాళన డిపిఆర్ తయారు కాకుండానే అవినీతి జరిగిందని మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు ఈటల రాజేందర్ కూడా ద్వందవైఖరితో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. డబ్ల్యూహెచ్ఓ చెప్పిన మాటలను, హెచ్చరికలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు.మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే నల్లగొండ జిల్లాలో ఎవరు కూడా తిరగలేరని, ప్రజల తిరుగుబాటు మొదలైతదన్నారు.మూసీ ప్రక్షాళన చేయాలంటే గైడ్‌వాల్‌తో మూసీ పరివాహక బఫర్‌జోన్ లో ఉన్న ప్రజలను కూడా తరలించాల్సి ఉందన్నారు.మూసీ మురికికూపంలో ఉన్న ప్రజలను సురక్షితమైన చోటుకు తరలించే ఆలోచన ఉందన్నారు. కానీ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రాజకీయాల కోసం డ్రామాలాడుతున్నారని విమర్శించారు.నాడు మూసీనది నీళ్లు తాగిన రోజులను నేడు తీసుకురావాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంచి పేరు వస్తుందని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారే కానీ మరొటిలేదన్నారు. నల్లగొండ జిల్లా ప్రజల కష్టాలు మీ పార్టీలకు అవసరం లేనప్పుడు మా ప్రాంత ప్రజలకు కూడా మీ పార్టీలతో అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్‌చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు లింగాలవెంకన్న, చెవుగోని శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీ గురుకుల పాఠశాలలో కనీసవసతులు కల్పించాలి

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామ పరిధిలోని చిన్నపూడి గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మాజ్యోతిరావుపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల(చందుపట్ల)లో విద్యార్థులకు కనీసవసతులు కల్పించాలని మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పాఠశాలను మానవహక్కుల వేదిక కమిటీ సందర్శించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గురుకుల పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని తెలిపారు. మొత్తం నాలుగు గదులలో 379 మంది విద్యార్థులను ఉంచడం వల్ల విద్యార్థులకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. విద్యార్థులకు లైబ్రరీ, ల్యాబ్ పరికరాలు అందుబాటులో ఉన్నా సరిపడా గదులు లేక విద్యార్థులు వినియోగించుకోలేకపోతున్నారని చెప్పారు .హాస్టల్ వసతి గదులు పైకప్పు లీకేజీ అవుతుందన్నారు.మరుగుదొడ్లు సరిపడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు గురుకుల పాఠశాలలకు పక్కాభవనాలు నిర్మించి విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురవయ్య జిల్లా సహాయకార్యదర్శి చెట్టిపల్లి కాశీరాం, మహమ్మద్ , గడ్డం వెంకటరమణ,మహమ్మద్ ఫయాజ్ ఉన్నారు.



గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతం

- ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించని అధికారులు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో గ్రూప్-3 మొదటి స్టేషన్ పరీక్షలు ఉదయం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అభ్యర్థులు సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి హాజరయ్యారు.జిల్లావ్యాప్తంగా . 66పరీక్షా కేంద్రాలో, 22 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్ పర్య వేక్షణలో గ్రూప్ 3 పరీక్షలు కొనసాగాయి . హాల్ టికెట్లతో వచ్చిన అభ్యర్థులను క్షుణ్ణం గా తనిఖీ చేసిన తర్వాతనే లోనికి పంపించారు. పరీక్షాకేంద్రంలోనికి మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్త కాలకు ఏలాంటి అనుమతించలేదు. సిట్టింగ్‌స్క్వాడ్ బృందం అనుక్షణం నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి.పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.సెకండ్ సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు జరిగింది. దూర ప్రాంతా ల నుంచి వచ్చే అభ్యర్థులు కొద్దిగా ఆలస్యం కావడంతో పరుగుపరుగున సమయానికి పరీక్షాకేంద్రానికి హాజరయ్యారు. కొన్నిచోట్ల ఆలస్యంగా పరీక్షాకేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులకు అధికారులు అనుమతించకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.



వామ్మో.. బూడిద !

- క్యాన్సర్, హృద్రోగ సమస్యలు వస్తాయని తండా, కాలనీవాసుల ఆందోళన
- ఇండ్లలోకి చేరుతున్న మిల్లుల బూడిద, కాలుష్యం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



మిర్యాలగూడ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న జంకుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోత్ తండ, ఇండస్ట్రియల్ కాలనీ, రాజీవ్ నగర్, జంగాల కాలనీ, జంకుతండ ప్రజలు పరిశ్రమల నుంచి వచ్చే బూడిదతో సహవాసం చేస్తున్నారు. ఆయా కాలనీల సమీపంలోనే ఇండస్ట్రియల్ ఉండడం వారు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా పొగ, బూడిద బయటకు వదులుతుండడంతో నిత్యం అవస్థలు పడుతున్నారు. ఇంటి ముందు బట్టలు, ఇంటి సామాన్లపై ఉదయం లేచి చూస్తే నల్లటి బూడిద ఆవరించి ఉంటోంది. పది వరకు భారీ రైస్ మిల్లులు, రెండు, మూడు చిన్న మిల్లులు ఉండగా కనీసం కాలనీ వాసులు పేర్కొంటున్న పొగ, దుమ్ము, బూడిద వంటి సమస్యలు పట్టించుకోకపోవడంతో ఎక్కడ రోగాల బారినా పడి మృత్యువాత పడతమోనన్న ఆందోళన నెలకొంది. మిల్లులు వదిలే కలుషిత గాలి, బూడిదతో క్యాన్సర్, హృద్రోగ సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఇప్పటికే అనేక మంది రోగాల బారినా పడి మృతి చెందారని ఇంక ఎంత మంది చనిపోవాలని వాపోతున్నారు. మిల్లుల నుండి వచ్చే బూడిద, దుమ్ము, పొగ విషయమై ఆయా మిల్లు యాజమాన్యాలను ప్రశ్నిస్తే మాది కాదంటే మాది కాదని దాటేస్తున్నారని మాలోత్ తండ చెందిన దశరథ్ నాయక్,రజినీలు పేర్కొన్నారు. గతంలో పొల్యూషన్ అధికారుల దృష్టికి తీసుకవెళ్ళమని వారి హెచ్చరికతో తాత్కాలిక చర్యలు తీసుకోని మళ్ళీ పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నమని చెప్పారు. అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

ముదిరాజ్ సంఘం కమిటీల ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శనివారం వైయస్ ఎస్, షాదీ ఖానా గార్డెన్ ఆవరణలో నిర్వహించిన ముదిరాజ్ సంఘం జిల్లా మహాసభలో, సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సభ్యులతో కమిటీలను ఎంపిక చేశారు.ముదిరాజ్ సంఘం,రాజపేట మండల అధ్యక్షుడుగా పులిచంద్రమౌళి, ప్రధానకార్యదర్శిగా , పాండవుల భిక్షపతి ఎంపికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా బెత్తం బాలరాజును ప్రకటిస్తూ నియామకపత్రాన్ని హరినాథ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సాగర్‌లో 85శాతం సమగ్ర సర్వే పూర్తి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో ఆదివారం నాటికి సమగ్ర సర్వేలో భాగంగా 85శాతం పూర్తి అయినట్లుగా నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీ ,పైలాన్ కాలనీ కలుపుకొని 12 వార్డులు ఉన్నాయి.. ఈ నెల 9వ తేదీ నుండి సర్వేను కొనసాగిస్తున్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో4520 ఇండ్లకు సంబంధించి సమగ్ర సర్వే చేయాల్సి ఉండగా ఆదివారం వరకు3838 నివాసాలలో సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెల 18వ తేదీ వరకు సమగ్ర సర్వేను పూర్తి చేసి సర్వే నిర్వహించిన వివరాలను ఆన్లైన్ చేయాల్సి ఉంది.

టీయూటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జానకిరాములు



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా జిల్లాలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న ఊటుకూరి జానకి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జానకి రాములు మాట్లాడుతూ ఇటీవలే అదిలాబాద్ జిల్లాలో జరిగిన సంఘ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చూపడంలోనూ, ఉద్యమాలు చేపట్టడంలోనూ టీయూటీఎఫ్ సంఘం ముందుంటుందని వెల్లడించారు. సంఘ అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కారం చూపేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన సంఘ నాయకులకు, సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జానకి రాములుకు పలువురు సంఘ నాయకులు ఉపాధ్యాయులు, బందు మిత్రులు శుభాకాంక్షలు చెప్పారు.

ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు ప్రారంభం

- మొదటిరోజు నల్గొండలో 8810 హాజరు
- మిర్యాలగూడలో.2,934 మంది హాజరు
- కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం జరిగిన గ్రూప్-3 పరీక్షల్లో భాగంగా నల్గొండ జిల్లాలో మొదటి రోజు నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రారంభమై మొదటి రోజు ఉదయం సాయంత్రం జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. నల్గొండ పట్టణాలలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షల వివరాలను ఆమె తెలియజేస్తూ నల్గొండ పట్టణంలో ఏర్పాటు చేసిన 35 పరీక్ష కేంద్రాలకు ఉదయం 12216 మంది అభ్యర్థులను కేటాయించగా, పరీక్షకు 8810 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 3406 మంది గైరు హాజరయ్యారని తెలిపారు.మధ్యాహ్నం పరీక్షకు 12216 మందికి గాను, 8776 మంది హాజరుకాగా, 3440 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. ఇక మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన 28 పరీక్ష కేంద్రాలకు మొత్తం 7798 మంది అభ్యర్థులను కేటాయించగా, ఉదయం పరీక్షకు 2,934 మంది హాజరు కాగా, 4864 మంది గైరహాజరయ్యారు . మధ్యాహ్నం పరీక్షకు మిర్యాలగూడ పట్టణంలో



7798 కి గాను, 2930 మంది హాజరు కాగా, 4868 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు.

పరీక్షకేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

గ్రూప్-3 పరీక్షలు ప్రారంభమైన వెంటనే కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పరీక్షాకేంద్రాలను తనిఖీ చేశారు.ముందుగా సెయింట్ ఆల్ఫాన్సెస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షాకేంద్రాన్ని సందర్శించి అక్కడ పరీక్షకు హాజరైన, గైర్హాజరైన అభ్యర్థుల వివరాలను పరీక్షాకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డి.రాంబాబుతో అడిగి తెలుసుకున్నారు.కాగా ఈ కేంద్రంలో 528 మంది అభ్యర్థులను కేటాయించగా కలెక్టర్ కేంద్రాన్ని సందర్శించే సమయానికి సగానికి పైగా గైర్హాజరైనట్లు తెలిపారు.తర్వాత కలెక్టర్ డాన్ బాస్కో హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ కేంద్రానికి 348 మంది అభ్యర్థులను కేటాయించగా, 155 మంది పరీక్షకు హాజరుకాగా, 193 మంది గైర్హాజరయ్యారు .ఈ వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ రాయప్ప కలెక్టర్‌కు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని కూడా పరిశీలించారు.అక్కడ పరీక్ష కేంద్రం వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ అనిల్‌కుమార్ కలెక్టర్‌కు తెలియజేస్తూ 480 మందికి గాను 410 మంది హాజరయ్యారని, 70 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్- 3 పరీక్షల స్ట్రాంగ్ రూమును తనిఖీ చేశారు. మొత్తానికి మొదటి రోజు గ్రూప్-3 పరీక్షలు జిల్లాలో రెండు పట్టణాలలో సవ్యంగా జరిగాయని, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని తెలిపారు.

ఘనంగా హజరత్ బుర్హానొద్దీన్ ఔలియా దర్గా గంధం ఊరేగింపు

- పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని హజరత్ బుర్హానొద్దీన్ ఔలియా రహమతుల్లా అలై దర్గాగంధం, ఊరేగింపు గంజ్ మైమన్,మస్జిద్,నుంచి భక్తుల నడుమ భక్తిశ్రద్ధలతో ప్రారంభమై,కల్మ నాతే షరీఫ్ పఠిస్తు,అంబేద్కర్,చౌరస్తా నుండి కిసాన్ నగర్,దర్గా వరకు చేరుకుంది. అనంతరం దర్గాపై పూలచాదర్ సమర్పించి,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం ఊరేగింపులో దర్గా ముతవల్లిఖాజా బషీరోద్దీన్, కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్,నాయబ్ ముతవల్లిఖాజా ఖుత్బొద్దీన్,పప్పు వక్ఫ్ ప్రొటెక్షన్,కమిటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్,మైనారిటీ నాయకులు అమీన్ మెమన్ ఇబ్రహీం బియాబాని పాల్గొన్నారు.



'యువత స్వశక్తితో ఎదగాలి'

నవతెలంగాణ-మద్దిరాల

యువత స్వశక్తితో ఎదగాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో జంపాల సతీష్‌కు చెందిన హెయిర్ సెలూన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు సొంతంగా ఉపాధి కల్పించుకొని ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా మేడి కృష్ణమాదిగ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా మేడి కృష్ణ ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని పూర్వ విద్యార్థుల భవనంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ యాతాకుల రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా మేడి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా మిరియాల చిన్ని మాదిగ ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి గంగరాజు మాదిగ ఉపాధ్యక్షులుగా పిడమర్తి ఉమేష్ మాదిగ బొల్లంపల్లి అంజయ్య మాదిగ, కార్యదర్శిగా ఎడవల్లి కార్తీక్ మాదిగ ములకలపల్లి నరేష్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా ములకలపల్లి కిరణ్ మాదిగలను ఎన్నుకున్నారు. మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పి) మండల అధ్యక్షులుగా వీరమల్ల నవీన్ మాదిగ అధికార ప్రతినిధిగా పెడమర్తి శ్రీను మాదిగ ఉపాధ్యక్షులుగా బచ్చలకూరి జానయ్య మాదిగలను ఎన్నుకొని నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి మాదిగ సీనియర్ నాయకులు కనుకుంట్ల వెంకన్న మాదిగ, కోడి వెంకటయ్య మాదిగ, బత్తుల వెంకటరాములు పెడమర్తి వెంకటయ్య పిడమర్తి రాములు పల్లెల రాము మాదిగ ఎడవెల్లి కార్తీక్ మాదిగ యాతాకుల ప్రసాద్ మనోజ్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.





గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామం చెరువు నిండడంతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.సొంత ఊరు కావడంతో విచ్చేసిన ఆయన్ను ప్రజలు, గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా చెరువులో పసుపుకుంకుమ వేసి, హారతి ఇచ్చి పువ్వులు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు దుంబాల వెంకటరెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్, యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏమాల ఏలేందర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్ డెయిరీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సింహులు,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల మహిళ అధ్యక్షురాలు కనకమ్మ, మండల నాయకులు కళ్లెం జహంగీర్‌గౌడ్, పాండవుల సత్య ప్రకాష్, ఎండి ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సంఘటిత,అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న హమాలీలందరికీ పీఎఫ్,ఈఎస్ఐ, ప్రమాదబీమా, పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్యప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తిప్పర్తి మండలకేంద్రంలో పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు.వెంటనే అసంఘటిత రంగంలో ఎగుమతి ,దిగుమతి పనులు నిర్వహిస్తున్న బజారు హమాలీ, ప్రైవేట్ గోదామ్ హమాలీ, కూరగాయల మార్కెట్, ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలందరికీ కనీస పెన్షన్ రూ.10వేలు, ఈఎస్ఐ,పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తూ హమాలీ సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలైన వ్యవసాయ మార్కెట్‌యార్డు, ఎఫ్సీఐ, సివిల్ సప్లై, టిజి బీసీఎల్, ఎలక్ట్రిసిటీ స్టోర్‌లలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు.ఇండ్లు లేని హమాలీలకు ప్రభుత్వం ఇచ్చే ఇందిర ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తిప్పర్తి పట్టణ దిగుమతి దిగుమతి హమాలీవర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు భీమగాని గణేష్, అధ్యక్షుడు నరాల వెంకన్న, కార్యదర్శిగా నూకల శ్రీనివాస్, సభ్యులు నరాల పరమేష్,నరాల చిన్న వెంకన్న, నూకల సైదులు, పిట్టల మధు, రమేష్, సురేష్, సతీష్, వెంకన్న, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మసాయిపేట కొత్త చెరువు నింపితే రైతులకు సాగు, నీరు తాగునీరు



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

సైదాపురం చెరువు అలుగు పోస్తున్న సందర్భంగా అక్కడి నుండి మసాయిపేట కొత్త చెరువు నింపితే గ్రామంలోని రైతులకు సాగు నీరు తాగు నీరు లభిస్తుందని యాదగిరిగుట్ట మండల వర్కింగ్‌ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలెందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్యప్రకాష్, మండల నాయకులు కళ్లెం జహంగీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు.ఆదివారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో వారు మాట్లాడారు.అందుకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్లాన్ చూసి రెండు, మూడు రోజులలో చెరువుకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటానని చెప్పారన్నారు. చెరువు నిండితే గ్రామంలో భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు పంటలు బాగా పండి, వ్యవసాయ కూలీలకు గ్రామంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, గ్రామం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మండల మహిళా అధ్యక్షురాలు కనకమ్మ, యాకూబ్, శ్రీశైలం, బాబు, మల్లయ్య, హరి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



పానుగోటి అంజన్‌రావుకు నివాళి

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రానికి చెందిన పానుగోటి అంజన్ రావు దశదినకర్మ సందర్భంగా ఆదివారం రాష్ట్ర మాజీ తాడి కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట బాలల హక్కుల కమిషన్ సభ్యులు అంజన్ రావు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్,మర్రిగూడ టౌన్ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, చెరుకు వెంకటేష్ ఉన్నారు.



నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్‌లోని శంషాబాద్ పోర్ట్ గ్రాండ్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోదరుడు గుంటకండ్ల సురేష్ రెడ్డి కుమార్తె డాక్టర్ రమద-డాక్టర్ భీమేష్ రెడ్డిల వివాహ వేడుకకు బీఆర్‌యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అలాగే ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, నోముల భగత్, పైళ్ల శేఖర్ రెడ్డి, రవీందర్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల కృష్ణారెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, కర్నె ప్రభాకర్ లతో పాటు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.

నేడు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఉమ్మడి నల్గొండ జిల్లాకు రాక

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ అధ్యక్షులు నిరంజన్ అధ్యక్షతన వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు ఈ నెల 18న నల్గొండ జిల్లాకు వస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల సామాజిక మరియు విద్యాపరమైన స్థితిగతులను, అలాగే ఆర్థిక ప్రయోజనాలను, వారి వృత్తులు,వృత్తులలో ఉన్న ఇబ్బందులను అధ్యయనం చేసేందుకు, అలాగే వారి ఇబ్బందులను తొలగించి వారి పరిస్థితి మెరుగుపరిచేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసే విషయమై బీసీ కమిషన్ జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు.18 న ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన బీసీవర్గాల ప్రజలతో వ్యక్తిగతంగా, నమోదిత, నమోదు కానీ అసోసియేషన్‌ల నుండి దరఖాస్తులను, వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న మెటీరియల్, వెరిఫికేషన్ అఫిడవిట్‌తో పాటు 6 సెట్లు తెలుగు లేదా ఇంగ్లీషులో బీసీ కమిషన్‌కు అందజేయొచ్చని తెలిపారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని చిట్యాల, పిట్టంపల్లి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాలను నల్లగొండ జిల్లా పౌరసరఫరాల అధికారి బి.వెంకటేశ్వర్లు ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 115 మెట్రిక్‌టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామన్నారు.రైతుల ఖాతాలలోకి నేరుగా రూ.109 కోట్లు జమ చేశామని చెప్పారు.ఎఫ్ఏక్యూ ప్యాడి కొనమని సెంటర్ ఇన్‌చార్జిని ఆదేశించారు.

తాళ్ళవెల్లెంలలో కార్తీక దామోదర పూజలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలోని ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం కార్తీక దామోదర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయంలోని గర్భగుడిలో కృష్ణుని విగ్రహం ఎదుట దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా హోమాన్ని నిర్వహించడంతో పాటు పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు పామనగుళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస వనభోజనాలతో ఐక్యతా భావం

- అడిషనల్ పీపీఓ సిలివేరు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

కార్తీకమాస వనభోజనాలతో ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యతా భావం పెరుగుతుందని అడిషనల్ పీపీఓ సిలివేరు వెంకటేశ్వర్లు, నాయకులు మామిడి రామారావులు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామం లో కార్తీక మాస వన భోజన ఉత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. కార్తీకమాసం లో వన భోజనాలు ఆచరించడం పూర్వకాలం నుండి వస్తుందని, ఏడాదిలో ఒకసారి చెట్ల కింద అందరూ ఒకే సామూహికంగా భోజనాలు చేయడం సోదర భావాలను







పెంచడంతోపాటు పర్యావరణ రక్షణకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రకృతి వనభోజనం కార్తీక మాస పూజా విధుల్లో ముఖ్యమైనదన్నారు. వన భోజనం అంటే పచ్చటి ఆకుల మధ్య ప్రకృతిలో మమేకమై ప్రకృతికి నివేదించే అందరూ కలిసి ఆనందంగా ఆరగించడం అన్నారు. అనంతరం ఉసిరిక, అశ్వత్థ, బిల్వ తదితర వృక్షాల నీడలో సామూహింగా భోజనం చేశారు. ముందుగా కుమ్మరబండ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ మామిడి పద్మ ఆధ్వర్యంలో గ్రామంలో ఊరేగింపుగా కార్తీకమాస మన భోజనాలకు కుమ్మర కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు .ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మామిడి జానకి రామారావు, కొలిపాక రామలింగం, కడారు మల్లయ్య, గొల్లపల్లి రాజయ్య ,గొల్లపల్లి చుక్కయ్య,కొలిపాక రామకృష్ణ ఉడుం రాజేష్, బాడిశ మట్టయ్య కుమ్మరి సంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు వాస్తు పూజ, వాస్తుహోమం, వాస్తుబలి, మూలమంత్రహోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బ్రహ్మదేవర లక్ష్మయ్య సువర్ణ, బ్రహ్మదేవర పద్మా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్రె రామ్మూర్తి వెంకటలక్ష్మి, బ్రహ్మదేవర విశ్వనాథం అరుణ, బ్రహ్మదేవర లక్ష్మయ్య సువర్ణ, బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి , గర్రె వెంకన్న, శ్రీనివాస్, వీర్లపాటి రాంబాబు, బ్రహ్మదేవర నర్సింహారావు, వీర్లపాటి కృష్ణ, గర్రె మురళీమోహన్, బ్రహ్మదేవర రమేష్, రామకృష్ణ, పోతుగంటి రామ్మూర్తి ,సోమా అశోక్, వీర్లపాటి జానయ్య పాల్గొన్నారు.

